
క్లుప్తంగా

28న నృసింహునికి చందనాలంకరణ



పెంచలకోన క్షేత్రం

రాపూరు: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో స్వయంభువుగా వెలసిన పెనుశిల లక్ష్మీనరసింహస్వామి మూలమూర్తి 28వ తేదీన చందనాలంకరణలో దర్శనమివ్వనున్నట్లు దేవస్థానం అధికారులు తెలిపారు. గురువారం స్వామివారి జన్మ నక్షత్రం స్వాతి కావడంతో ఉదయం 4గంటలకు సుప్రభాతం, 9 గంటలకు శాంతిహోమం, 10గంటలకు కల్యాణం, రాత్రి 7 గంటలకు బంగారు గరుడసేవ నిర్వహించనున్నట్లు తెలిపారు.

దగ్గు ఉంటే పరీక్షలు తప్పనిసరి



చిల్లకూరు: అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న చిల్లకూరు వైద్య సిబ్బంది

చిల్లకూరు: పొడి దగ్గు ఎక్కువ రోజులుగా ఉంటే వెంటనే స్థానికంగా ఉన్న పీహెచ్‌సీలలో క్షయ పరీక్షలు చేయించుకోవాలని చిల్లకూరు వైద్యురాలు తేజస్విని తెలిపారు. జాతీయ క్షయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం చిల్లకూరు పీహెచ్‌సీ పరిధిలో ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు మాట్లాడుతూ క్షయ వ్యాధి త్వరగా తగ్గి పోయేందుకు ప్రభుత్వం ఖరీదైన మందులు అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీఎస్ సురేంద్రరెడ్డి, పీహెచ్‌సీ పర్యవేక్షకులు, సీహెచ్‌ఓలు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా పరికరాలు పంపిణీ



క్రీడా పరికరాలు అందుకుంటున్న చిట్టేడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు

కోట: చిట్టేడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ఆదివారం జీవీఆర్ ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ కంపెనీ సహకారంతో రూ.35 వేలు విలువజేసే క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. జీవీఆర్ సంస్థల వ్యవస్థాపకుడు గ్రంధి వెంకటేశ్వరరావు జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు క్రీడాపరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ఎండీ చల్లారావు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నారు. గ్రామీణ క్రీడల్లో చిట్టేడు హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారని, వారికి తమ సంస్థ ద్వారా క్రీడాప రికరాలు అందజేసి ప్రోత్సాహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం కృష్ణన్, హెచ్ఎం నిర్మలాదేవి, పీడీ కృష్ణ పాల్గొన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ



పేదలకు బట్టలు పంపిణీ చేస్తున్న మగ్దూం

గూడూరు రూరల్: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పేదలకు దుస్తులను ఉచితంగా పంపిణీ చేశారు. పట్టణంలోని చర్చివీధితోపాటుగా పలు ప్రాంతాలలో భిక్షాటన చేసుకుని జీవించే వారికి ఒక జత బట్టలను అందించినట్లు వైఎస్ఆర్ సీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూం తెలిపారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలోని మహ్మద్ పక్రుద్దీన్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పదిహేనేళ్లుగా తన వంతు సహాయ కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. 169 వారాలపాటు 100 మందికి భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశామని అన్నారు. సేవా కార్యక్రమాలకు అండగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ సహకారం కూడా మరువరానిదని అన్నారు. ఫరీనా, సర్తాజుద్దీన్, అమృద్దీన్, అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకర్లతో తాగునీటి సరఫరా



ట్యాంకర్లతో తాగునీటి సరఫరా చేస్తున్న నాయకులు

గూడూరు రూరల్: గూడూరు పట్టణ, రూరల్ ప్రాంతాల్లో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఊటుకూరు మహేంద్రరెడ్డి, గూడూరు జెడ్పీటీసీ ఊటుకూరు యామిని తెలిపారు. పట్టణ పరిధిలో తాగునీటి ఇబ్బందులు ఉండడంతో ఆదివారం టిడ్కో ఇళ్లలోని కుటుంబాలనకు తాగునీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేశారు.

కలసికట్టుగా వైఎస్ఆర్ సీపీని గెలిపిద్దాం



చిల్లకూరు: సమావేశంలో మాట్లాడుతున్న ఎంఆర్‌సీ రెడ్డి



ముత్యాలమ్మకు పూజలు చేసి, బయటకు వస్తున్న వైఎస్ఆర్ సీపీ నాయకులు

చిల్లకూరు: గ్రామస్థాయి కార్యకర్త నుంచి నాయకుల వరకు ప్రతి ఒక్కరు కలసికట్టుగా పని చేసి, సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీకి అత్యధిక మెజారిటీ సాధించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకుందామని ఎన్నికల పరిశీలకుడు ఎంఆర్‌సీ రెడ్డి పిలుపునిచ్చారు. మండల తీర ప్రాంతంలోని తూర్పు కనుపూరులో ఆదివారం మండలంలోని అన్ని పంచాయతీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, వైఎస్ఆర్ సీపీ గూడూరు నియోజకవర్గ అభ్యర్థి మేరిగ మురళీధర్‌లు ముందుగా ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలో కోవిడ్ కారణంగా కొన్ని పనుల్లో వెనకబడినప్పటికీ ఎనలే ని అభివృద్ధి రాష్ట్రంలో చేసి చూపించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలోని డ్వాక్రా గ్రూపు మహిళలకు రూ. 27,648 కోట్ల రుణాలను విడతల వారీగా చెల్లించి నేడు మహిళలు తలెత్తుకునేలా చేశారని అన్నారు. అనంతరం ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గూడూరు నియోజకవర్గ అభివృద్ధికి రూ.2 వేల కోట్లు నిధులు మంజూరు చేసి, పనులు చేపట్టారన్నారు. అలాగే రహదారుల నిర్మాణాలు, సాగరమాల, పలు పరిశ్రమలు, తిరు పతి పార్లమెంటు పరిధిలో ఎన్నో శాస్త్ర సాంకేతిక విద్యా సంస్థలు ఏర్పాటు చేశారన్నారు. అనంతరం వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి మేరిగ మురళీధర్ మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంతో తనకు ఎంతో అనుబంధం ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీకి రెండు సార్లు బటన్ నొక్కి విజయ తీరాలకు తీసుకుని వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిల్లకూరు, గూడూరు మండలాల కన్వీనర్లు యద్దల మధుసూదన్‌రెడ్డి, మల్లు విజయ కుమార్ రెడ్డి, గూడూరు ఏఎంసీ చైర్ పర్సన్ ఓడూరు యమునమ్మ, వైస్ ఎంపీపీ వేమారెడ్డి కుమారస్వామిరెడ్డి, మాజీ ఎంపీపీలు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, యారం వెంకటసుబ్బయ్య నాయకులు యద్దల నరేంద్రరెడ్డి, బుర్లా విష్ణువర్ధన్‌రెడ్డి, శరత్‌కుమార్‌రెడ్డి, నాగరాజు, బాలక్రిష్టారెడ్డితోపాటుగా ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

వధూవరులకు నేదురుమల్లి ఆశీర్వాదం



వధూవరులను ఆశీర్వధిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

సైదాపురం: శ్రీడ్స్ ఫంక్షన్ హాల్‌లో తిరుపతి జిల్లా వైఎస్ఆర్ సీపీ కార్యవర్గ సభ్యుడు వరదబండి ప్రభాకర్‌రెడ్డి కుమార్తె మౌలిక, చంద్రకుమార్‌రెడ్డిల వివాహ వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఈ వేడుకల్లో వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, నెమళ్లపూడి సురేష్ రెడ్డి, పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, మండల నేతలు మన్నారపు రవికుమార్, రామ్‌గోపాల్‌రెడ్డి, అబ్బిరాజు, సుబ్బారెడ్డి, మాలకొండారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, రాధారెడ్డి, దయాకర్‌రెడ్డి తదితరులు వధూవరులను ఆశీర్వదించారు.

ఈద్గాకు స్థలం కేటాయిస్తాం



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

సూళ్లూరుపేట: జామియా మసీదు పరిధిలోని ముస్లింలకు ఈద్గాకు స్థలం కేటాయిస్తానని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. ఆదివారం రాత్రి జామియా మసీదు ముత్తవల్లీ ఎస్‌కే గౌస్ ఆహ్వానం మేరకు ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్బరియా మసీదు వారికి మన్నారుపోలూరు వద్ద ఈద్గాకు స్థలం ఇచ్చామని, జామియా మసీదు పరిధిలోని ముస్లిం సోదరులకు కూడా స్థలం కేటాయించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడు అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా మట్టల ఆదివారం

దొరవారిసత్రం: మండలం పరిధిలోని పలు గ్రామాల్లోని చర్చిల్లో ఆదివారం మట్టల ఆదివారం ఘనంగా నిర్వహించారు. డీవీ సత్రం, ఏకొల్లు, రామారెడ్డికండ్రిగ, ముచ్చలగుంట, ఆనేపూడి, కుప్పారెడ్డిపాళెం, నెలబల్లి తదితర గ్రామాల్లోని ఎస్ఏల్‌సీ చర్చిలు, వివిధ ప్రాంతాల్లోని మందిరాల్లో మట్టల ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఈత మట్టలు చేతపట్టుకుని గ్రామ వీధుల్లో ర్యాలీ చేశారు. ఆయా ప్రాంతాల్లోని చర్చిల్లో మట్టల ఆదివారం ప్రత్యేకత సంఘ సభ్యులకు తెలియజేశారు.

గూడూరులో...

గూడూరు రూరల్: పట్టణంలోని సౌతాంధ్ర లూథరన్ చర్చి పరిధిలోని పరిశుద్ధ పౌలు పేతురు లూథరన్ చర్చి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో మట్టాల ఆదివారం ర్యాలీని ఘనంగా నిర్వహించారు. సంఘ కాపరి రెవరెండ్ డేవిడ్ ప్రశాంత్ ఆధ్వర్యంలో చైర్మన్ రాజయ్య పర్యవేక్షణలో కమిటీ సభ్యులతోపాటుగా చర్చి పెద్దలు, పిల్లలు మట్టలు చేత బట్టి గడియారం స్తంభం సెంటర్ నుంచి మార్కెట్ మీదుగా చర్చి వరకు ర్యాలీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



డీవీసత్రం చర్చిలో ఈత మట్టలతో నినాదాలు

చిల్లకూరులో..

చిల్లకూరు: ఈస్టర్ పర్వదినానికి ముందుగా వచ్చే ఆదివారం రోజున క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో మట్టల ఆదివారం వేడుకలను నిర్వహిస్తారు. కమ్మవారిపాళెం గ్రామంలోని లోగోస్ లూథరన్ చర్చిలో సంఘ కాపరి రెవరెండ్ శరత్‌చంద్ర ఆధ్వర్యంలో పిల్లలు మట్టలను చేతబట్టి వీధుల్లో తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు. తీర ప్రాంతంలోని ఏరూరులోని జాన్స్ లూథరన్ చర్చిలో చర్చి పెద్ద మంచాల లలితమ్మ ఆధ్వర్యంలో బ్రదర్ విజయకుమార్ పర్యవేక్షణలో మట్టల ఆదివారం వేడుకలు నిర్వహించారు. అలాగే మోమిడి చర్చిలో పాస్టర్ ప్రిన్స్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఓడూరు, కలవకొండ, పల్లమాల, అన్నంబాక, తిమ్మనగారిపాళెం, నాంచారమ్మపేట గ్రామాల్లో కూడా వేడుకలను నిర్వహించారు.

క్రైస్తవుల శాంతి ర్యాలీ

కోట: మట్టల ఆదివారాన్ని పురస్కరించుకుని స్థానిక సెయింట్‌పాల్స్ లూథరన్ చర్చి ఆధ్వర్యంలో కోటలో ర్యాలీ నిర్వహించారు. పాస్టర్ రెవరెండ్ నరేష్‌కుమార్ దేవుని మహిమలు వినిపిస్తూ ప్రార్థన గీతాలు ఆలపించారు. బజారువీధి నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకు ర్యాలీ సాగింది. మట్టల ఆదివారం ప్రత్యేకతను వివరించారు. ఈ కార్యక్రమంలో దుంపల రవి, రమ్య సురేష్ పాల్గొన్నారు.



మట్టలు చేతబట్టి ర్యాలీ చేస్తున్న క్రైస్తవులు



చిల్లకూరు: మట్టలతో క్రైస్తవుల ర్యాలీ



ర్యాలీలో మట్టలతో క్రైస్తవులు

వైఎస్ఆర్ సీపీ విస్తృత ప్రచారం

- మేరిగ తనయుల ప్రచారానికి విశేష స్పందన



కరపత్రాలను అందించి వైఎస్ఆర్ సీపీని గెలిపించాలని కోరుతున్న డాక్టర్ రేవంత్ చక్రవర్తి

గూడూరు రూరల్: పట్టణంలో రెండు రోజులుగా వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి మేరిగ మురళీదర్ తనయుడు డాక్టర్ రేవంత్ చక్రవర్తి చేపడుతున్న ప్రచారానికి విశేష స్పందన లభించింది. పట్టణంలోని 3వ వార్డు బనిగేసాహెబ్ పేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ రాష్టంలో వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు సంక్షేమ పథకాలతో ఎంతో మంది ఆర్థికంగా బలపడ్డారని తెలిపారు. అందరూ కలసికట్టుగా మరోసారి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. అలాగే గూడూరు నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ అభ్యర్థిగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో ముందుకు వస్తున్న మేరిగ మురళీధర్‌ను కూడా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గూడూరులో ముచ్చటగా మూడో సారి కూడా వైఎస్ఆర్ సీపీకి పట్టం కట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బూదూరు గురవయ్య, పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, కొండూరు సునీల్‌రెడ్డి, మగ్దూం, మాజీ కౌన్సిలర్లు తాళ్లూరు శ్రీనివాసులు, దాసరి వెంకటేశ్వర్లు, అజీజ్‌ఖాన్, అల్తాఫ్, విజయ్, బిక్కు సాహెబ్, శ్రీధర్‌రెడ్డి, సుభాన్, పూర్ణచంద్ర, అశోక్ రెడ్డి, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియెట్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

దొరవారిసత్రం: మావిళ్లపాడు గ్రామ పరిధిలో ఉన్న ఆదర్శ పాఠశాలలో 2024–25 ఏడాదికి ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి ఈ నెల 28 నుంచి మే నెల 22వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని స్థానిక ప్రిన్సిపల్ సీహెచ్ సుమలత తెలిపారు. సంబంధిత జిల్లాలో గుర్తింపు పొందిన పాఠశాలలో 10 ఉత్తీర్ణులై ఉండాలి. వివరాలకు 70329 96508, 91609 95627 ఫోన్ చేయాల్సిందిగా ప్రిన్సిపల్ తెలియజేశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తున్న తహసీల్దార్ నరసింహారావు

వాకాడు: మండలంలోని పోలింగ్ కేంద్రాలను ఆదివారం తహసీల్దార్ నరసింహారావు పరిశీలించారు. పోలింగ్ కేద్రాలలో ముందస్తుగా అన్ని వసతులను సిద్ధం చేసి నివేదికలను తయారు చేయాలని తహసీల్దార్ బీఎల్‌ఓలను ఆదేశించారు. మండలంలోని 36 పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి, మౌలిక వసతులపై పలు సూచనలు చేశారు. ఈయన వెంట ఆర్ఐ సెల్వ, సిబ్బంది ఉన్నారు.

ఎస్వీజీపీలో పూర్వ విద్యార్థుల సమావేశం



పూర్వ విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతున్న ఐఆర్‌టీఎస్ అధికారి వై.బాలాజీకిరణ్

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతి శ్రీవేంకటేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల అలూమ్ని సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వై.ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమావేశానికి 400 మందికి పైగా విద్యార్థులు హాజరు కావడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఎస్వీజీపీలో చదువుకున్న వీరంతా ప్రస్తుతం ఎంతో ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. టీసీఎస్ తదితర మల్టీనేషనల్ సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో, ఐఆర్‌టీఎస్ తదితర సివిల్ సర్వీసెస్‌లో ఉన్నత ఉద్యోగాలలో ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఎస్వీజీపీ పూర్వ విద్యార్థుల అలూమ్ని సంఘం కళాశాలకు ఎన్నో సహాయ సహకారాలు అందించిందని తెలిపారు. ఈ సేవలను విస్తృతం చేయడానికి అలూమ్ని సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు తెలిపారు. రిజిస్టర్డ్ సంఘంగా కళాశాల అభివృద్ధికి విశేష సహాయాలను పూర్వ విద్యార్థులు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఐఆర్‌టీఎస్ అధికారి, హైదరాబాద్ రైల్వే డివిజన్ సీనియర్ కమర్షియల్ మేనేజర్ వై.బాలాజీ కిరణ్, రిటైర్డ్ ప్రిన్సిపాళ్లు వి.శివరామన్, వి.ప్రభాకరన్, కెమికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ఆర్‌వీ రమణకుమార్, జనరల్ సెక్షన్ విభాగాధిపతి ఎస్వీ గౌరీశంకర్, అధిక సంఖ్యలో పూర్వ విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

కుల్లూరులో ఉచిత వైద్య శిబిరం



కుల్లూరు వైద్య శిబిరంలో డాక్టర్ బిందుమీనన్‌తో మాదాసు దంపతులు

కలువాయి: కుల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బిందుమీనన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రముఖ న్యూరాలజీ, పక్షవాత నిపుణురాలు డాక్టర్ బిందుమీనన్ శిబిరంలో రోగులను పరీక్షించారు. మూర్ఛ, పక్షవాతం, కీళ్ల నొప్పులతో బాధపడుతున్నవారి పరీక్షించి, వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరేళ్లుగా పక్షవాతం బారిన పడే ప్రజల సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్నారు. పక్షవాతం బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వైఎస్ఆర్ సీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం, నళినమ్మ దంపతులు శిబిరానికి సహాయ సహకారాలు అందించారు.

ఉపవాసంతో ఆత్మ ప్రక్షాళన



నాయుడుపేట జామీయ మసీదు



జామీయా మసీదు వద్ద ఇఫ్తార్ విందులో ముస్లింలు

- రంజాన్ మాసంలో ముస్లింల పవిత్ర దీక్ష
- ప్రతిరోజూ మసీదుల వద్ద ప్రత్యేకంగా ఆష్ (గంజి) పంపిణీ

నాయుడుపేట టౌన్: రంజాన్ మాసంలో ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్ష చేపడుతారు. నియమనిష్టలతో చేపట్టే ఈ ఉపవాస దీక్షతో ఆత్మప్రక్షాళన సాధ్యమని నమ్మకం. వేకువజామునే లేచి సహారి చేసిన తరువాత సాయంత్రం వరకు కూడా ఎలాంటి ఆహార పానీయాలను తీసుకోకుండా ఉపవాసం ఉంటారు. సాయంత్రం మసీదుల వద్ద జరిగే ఇఫ్తార్ ప్రార్థనలతో ఉపవాస దీక్షలను ముగిస్తారు. సహారి తరువాత నుంచి పచ్చి మంచినీళ్లే కాకుండా కనీసం గొంతులోని లాలాజలాన్ని కూడా మింగకుండా ఉపవాస దీక్షలను చేపడుతుంటారు. రంజాన్ మాసంలో మసీదుల వద్ద పంపిణీ చేసే ఆష్(గంజి)కు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ప్రతి మసీదు వద్ద ఆష్‌ను ప్రత్యేకంగా తయారు చేస్తూ ఉపవాస దీక్షలు ఉండేవారికి ఇఫ్తార్ సమయంలో పంపిణీ చేస్తుంటారు. అలాగే ఉపవాస దీక్షలు ఉంటున్న అనేకమంది మసీదుకు వచ్చేటప్పుడు ఇఫ్తార్ విందు కోసం ఖర్జూరాలు, అరటి పండ్లు తదితర తినుబండారాలను తీసుకువస్తూ సామూహికంగా ఉపవాస దీక్షలున్న వారికి పంపిణీ చేస్తుంటారు. ముఖ్యంగా మసీదుల వద్ద పంపిణీ చేసే ఆష్ కోసం స్థానికులు అనేక మంది సాయంత్రం నుంచే బారులు తీరి ఆష్‌ను తీసుకెళ్లి ఇంటి వద్ద భక్తిశ్రద్ధలతో సేవిస్తుంటారు. హిందువులు సైతం మసీదు వద్దకు వచ్చి ఆష్‌ను తీసుకెళ్తూ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంటారు. కొంతమంది మసీదుల వద్ద ఆష్ తయారు చేసేందుకు వారి పేరుతో విరా ళాలు సైతం అందిస్తూ దాన గుణాన్ని చాటుకుంటారు. రంజాన్ మాసంలో ప్రార్థనలు నిర్వహిస్తూ అల్లా నుంచి వరాలు పొందుకొని సౌభాగ్యంగా ఉంటారు. కఠోర ఉపవాస దీక్షతో మనసు చిత్తశుద్ధితో ప్రార్థిస్తే చక్కటి జీవిత గమనాన్ని పొంద వచ్చని మౌలానాలు ప్రబోధిస్తున్నారు.



జామీయా మసీదు వద్ద ఆష్ తయారు చేసి పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

అలనాటి ఆచారం... ఆష్ పంపిణీ



నాయుడుపేట పట్టణంలోని జామియా మసీదు (పెద్ద మసీదు)లో 200 ఏళ్ల క్రితమే రంజాన్ మాసంలో క్రమం తప్పకుండా ఆష్ పంపిణీ చేసేవారని తెలుస్తోంది. వెంకటగిరి రాజాల పాలనలో అప్పటి సామంత రాజులుగా ఉన్న ఆర్కాట్ నవాబులు జామియా మసీదును నిర్మించి రంజాన్ మాసం ప్రాముఖ్యతను చాటి చెప్పేవారు. అప్పటి నుంచి ఈ మసీదులో ఉపవాస దీక్షలు ఉన్నవారందరికీ ఆష్ పంపిణీ చేస్తున్నారు. ఇప్పటికీ ఈ తంతు నిరంతరంగా కొనసాగుతోంది.

- హాజీ రంతుల్లా సాహెబ్, జామియా మసీదు ముతవల్లీ, నాయుడుపేట

ఆరోగ్య ప్రదాయిని ఆష్



ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎలాంటి ఆహారం తీసుకోకుండా ఉపవాస దీక్షలు ఉండేవారికి మసీదు వద్ద పంపిణీ చేసే ఆష్ ఎంతో ఆరోగ్య ప్రదాయినిగా ఉంటుంది. ఉపవాస దీక్ష విరమణకు మొదటిగా ఆష్‌ను తీసుకుంటే ఉదయం నుంచి కోల్పోయిన శక్తిని పొందుతారు. అంతే కాకుండా జీర్ణవ్యవస్థ సక్రమంగా జరిగే దివ్య ఔషధంగా ఆష్ ఉంటుంది. ఆష్ తరువాత ఏ ఆహారం తీసుకున్నా ఇబ్బంది ఉండదు.

- ఎస్‌డీ రహమాన్, అమరాగార్డెన్, మక్కా మసీదు మౌసన్, నాయుడుపేట

రాపూరులో కేంద్ర బలగాల కవాతు



రాపూరులో కవాతు నిర్వహిస్తున్న పోలీస్, పారామిలటరీ బలగాలు

రాపూరు: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివా రం పారా మిలటరీ, పోలీసు బలగాలు కవాతు నిర్వహించారు. రాపూరు ఎస్ఐ మాల్యాద్రి పోలీ సు, పారా మిలటరీ బలగాలతో కలసి రాపూరు, తెగచర్ల, పంగిలి, గిలకపాడు, తూమాయి గ్రామాల్లో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో నేపథ్యంలో శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా గ్రామాల్లోని పలు వీధుల్లో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.